కోర్ బ్రాంచ్‌లపైనే మౌలిక సదుపాయాల భవిష్యత్

● నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ చైర్మన్ సహస్రబుదే



వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎన్‌బీఏ చైర్మన్ సహస్రబుదే, జేఎన్టీయూ వీసీ టీకేకే రెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలోని మౌలిక సదుపాయాల భవిష్యత్తు కోర్ బ్రాంచిలైన సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల పైనే ఆధారపడి ఉందని నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) చైర్మన్ అనిల్ సహస్రబుదే అన్నారు. బుధవారం జేఎన్టీయూ వాటర్ రిసోర్సెస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌బీఏ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వంతెనలు, రహదారులు, డ్యామ్స్ నిర్మించే సివిల్ ఇంజనీర్లు లేకపోతే వ్యవసాయం, నీటి వనరులకు ఇబ్బందులు తప్పవన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సును తొలగిస్తే టాటామోటార్స్, మారుతీ వంటి ఆటోమొబైల్ కంపెనీలకు ఇంజనీర్లను ఎక్కడి నుంచి తీసుకురావాలని ప్రశ్నించారు. సివిల్, మెకానికల్ కోర్సులపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్స్‌కు, జేఎన్టీయూ అధికారులకు సూచించారు. కోర్ బ్రాంచ్‌ల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు ఏఐ, డేటాసైన్స్ వంటి మైనర్ డిగ్రీలు పూర్తిచేస్తే.. కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు ఏఐసీటీఈ అనుమతిస్తుందన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు గుర్తింపు

విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులకు పూర్తిసమయం అందుబాట్లో ఉంటున్న కాంట్రాక్టు/అడ్‌హాక్ టీచింగ్ అసిస్టెంట్స్‌ను ఎన్‌బీఏ సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్టులో ఫ్యాకల్టీగానే పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ప్రకారం విద్యాసంస్థల నాణ్యతను మూల్యాంకనం చేయాల్సి ఉందన్నారు.

కన్సల్టెన్సీలను అప్రోచ్ కావొద్దు

ఎన్‌బీఏ అక్రిడిటేషన్ పోర్టల్‌లో డేటా ఫిల్లింగ్ కోసమని కాలేజీలు కన్సల్టెన్సీలను అప్రోచ్ కావాల్సిన అవసరం లేదని సహస్రబుదే స్పష్టం చేశారు. ఎన్‌బీఏ ఫార్మాట్లో అడిగిన డేటాను సమర్పిస్తే చాలన్నారు. భారత ప్రభుత్వం తీసుకువస్తున్న నేషనల్ డిజిటల్ ఆర్కిటెక్చర్ తరహా వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీఏ సభ్య కార్యదర్శి అనిల్‌కుమార్ నాసా, ఒడిశా ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఎస్ఎస్ పట్నాయక్, ఎంఎస్ రామయ్య యూనివర్సిటీ డీన్ రంగనాథ్, జేఎన్టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు కామాక్షి ప్రసాద్, గిరిధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు దక్షిణ డిస్కం అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. రంగారెడ్డి జోన్‌లో పాతబకాయిల వసూళ్లు, అండర్ డిస్‌కనెక్షన్లు, కమర్షియల్ బిల్లుల వసూళ్లకు రంగారెడ్డి జోన్ డీఈటీ కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నోడల్ టీమ్‌ను నియమించారు. నోడల్ టీంలో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్, స్థానిక ఏడీఈ సభ్యులుగా ఉంటారు. బుధవారం బకాయిల వసూళ్లకు కాటేదాన్ తదితర ప్రాంతాల్లో స్థానిక ఆపరేషన్ వింగ్ ఇంజనీర్లతో కలిసి కమర్షియల్, కేటగిరి 3 సర్వీసులు పరిశీలించడంతో పాటు పాత బకాయిలు చెల్లించాలని వినియోగదారులకు సూచించారు. పలువురి నుంచి బకాయిలు వసూలు చేశారు. విద్యుత్ చౌర్యం, మీటర్ ట్యాంపరింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర

రవీంద్రభారతి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర పోషిస్తుందని సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ అన్నారు. బుధవారం రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నితిన్‌రెడ్డి ఆధ్వర్యంలో 'కాస్ట్యూమ్స్ డిజైన్ ఇన్ సినిమా వర్క్‌షాప్'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మూడు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాపును ఔత్సాహిక సినీ ప్రేమికులు వినియోగించుకోవాలన్నారు. సినిమా రంగంలో అనేక విభాగాల్లో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ ఒకటని అయితే సినిమా నిర్మాణంలో ఇది అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనకుండా అన్ని సినిమాల్లో కథకు తగినట్లు కాస్ట్యూమ్స్ ఉంటేనే సినిమా విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీపాద్ మాచర్ల, అక్షరకుమార్ తదితరులు పాల్గొని నిర్వాహకుడు నితిన్‌రెడ్డిని సత్కరించి అభినందించారు.



అధికారులతో కలిసి భూసేకరణ పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు

హెచ్‌సిటీ పనులకు భూసేకరణ పూర్తి చేయండి

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్-సిటీ పనులు ప్రారంభించేందుకు కావాల్సిన భూ సేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ జోన్‌లో పలు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. పాటిగడ్డ ఆర్‌ఓబీ, రసూల్ పుర ఫ్లైఓవర్, ఏఓసి చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం, ఆర్‌కేపురం, చిలకలగూడ ఆర్‌యూబీ పనులకు స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ అధికారులు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్ పాల్గొన్నారు.



జాతీయ ప్రిజన్ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ ఎ.నరసింహ తదితరులు

నేడు, రేపు ఎంసీహెచ్‌ఆర్డీలో ప్రిజన్ కాన్ఫరెన్స్

పంజాగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ప్రిజన్ సంస్థ ఆధ్వర్యంలో జైళ్లను పరివర్తన కేంద్రాలుగా ఏ విధంగా తీర్చిదిద్దాలి అనే అంశంపై దేశంలోనే మొట్ట మొదటిసారిగా రెండు రోజుల పాటు నేషనల్ ప్రిజన్ కాన్ఫరెన్స్-2025 జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవనరుల అభివృద్ధి సంస్థలో ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సీనియర్ ఐపీఎస్ అధికారులు, విద్యావంతులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు తదితరులు పాల్గొంటారని రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ, ప్రిజన్ వరల్డ్ సంస్థ ఉపాధ్యక్షుడు ఎ.నరసింహ తెలిపారు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను సంస్థ సభ్యులు ఎ.అశోక్‌కుమార్, బినీత్ సింగ్, ఎల్.ఎం.చౌదరి,వినోద లక్ష్మీతో కలిసి ఆవిష్కరించారు. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభిస్తారని, రెండో రోజు ముగింపు సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. డీజీపీ జితేందర్, సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ డీజీ వీకే సింగ్ తదితరులు హాజరవుతారని ఆయన చెప్పారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

- రేపటి నుంచే పరీక్షలు
- ఖైరతాబాద్ జోన్ పరిధిలో 35 కేంద్రాలు
- పరీక్ష రాయనున్న 8,112 మంది విద్యార్థులు
- ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖ అధికారులు

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): పది పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఖైరతాబాద్ జోన్ పరిధిలో విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జోన్ పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, షేక్‌పేట, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, వెంగళరావు నగర్, ఎర్రగడ్డ, బోరబండ డివిజన్ల పరిధిలో ఉన్న 17 ప్రభుత్వ ఉన్నత, రెండు ఎయిడెడ్, నాలుగు మైనార్టీ రెసిడెన్షియల్, నాలుగు గురుకులాలు, మూడు ప్రైవేట్ స్కూళ్లు ఉన్నాయి. మొత్తం 8,112 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు ఖైరతాబాద్ జోన్ పరిధిలో 35 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరు చొప్పున ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేసిన పలు ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు ఉన్నట్టు ఫిర్యాదులు అందడంతో అధికారులు వాటిపై దృష్టి సారించారు. ప్రతి తరగతి గదిలో ఫ్యాన్, తాగునీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు మాల్ ప్రాక్టీస్ జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు ఆదేశాలు జారీ చేశారు.



పటిష్ట భద్రత మధ్య ప్రశ్నపత్రాలు

ప్రశ్న పత్రాలను భద్రపరిచేందుకు పంజాగుట్ట, బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా ఠాణాలకు పరీక్షకు ముందురోజు ప్రశ్నపత్రాలు చేరుకుంటాయి. విద్యాశాఖ ఇచ్చిన అనుమతులు చూపించి పరీక్ష కేంద్రాల ప్రతినిధులు ఎగ్జామ్‌కు గంట ముందు భద్రత నడుమ తరలిస్తారు. 35 మంది సర్కిల్ సిబ్బందిని, ఇద్దరు రూట్ అధికారులను, 40 మంది సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించారు. ప్రశ్న పత్రాలను నిత్యం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తారు.

సమయపాలన ముఖ్యం

పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు సమయపాలన విషయంలో ఖచ్చితత్వాన్ని పాటించాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. పరీక్షకు సన్నద్ధమయ్యే విషయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. చదువుకునే సమయం దగ్గర్నుంచి పరీక్ష కేంద్రానికి వెళ్లే వరకు అంతా ఓ క్రమ పద్ధతిలో నడుచుకోవాలని చెబుతున్నారు. మరోవైపు విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని ఇప్పటికే విద్యాశాఖ సూచనలు జారీ చేసింది. ఆలస్యంగా వెళ్లడం వల్ల కొన్నిసార్లు పరీక్ష రాయకుండా వెనుదిరగాల్సి వస్తుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

సమయానికి చేరుకోండి

పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో కీలక ఘట్టం. ఈ పరీక్షలను చాలా జాగ్రత్తగా రాయాలి. హాల్‌టిక్కెట్ తీసుకున్న వెంటనే పరీక్ష కేంద్రం ఎక్కడ ఉందో చూసుకోవాలి. దూరాన్ని బట్టి ఎంత సమయం ముందుగా బయల్దేరాలో ప్లాన్ చేసుకుని కనీసం అరగంట ముందుగా కేంద్రానికి చేరుకుంటే మంచిది. రెండుసార్లు ప్రశ్నపత్రం చదివి జవాబులు రాస్తే పొరపాట్లు జరిగే అవకాశం ఉండదు.

- పవన్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు

ఒత్తిడికి లోను కావొద్దు

పరీక్షల సమయంలో విద్యార్థుల్లో తెలియని భయం ఉంటుంది. దీనివల్ల ఒత్తిడికి గురై పరీక్ష రాసే సమయంలో ఇబ్బందికరంగా ఉంటుంది. అందువల్ల విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దు. మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి. రాత్రి సమయాల్లో ఎక్కువగా మేల్కొని ఉండకుండా త్వరగా పడుకొని సూర్యోదయానికి ముందే నిద్రలేచి చదువుకుంటే మంచిది. పరీక్షకు అరగంటకు ముందే చదవడం ఆపేస్తే మనసు తేలికగా ఉంటుంది.

- పరశురాం, మానసిక నిపుణుడు

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

● టీపీసీసీ కార్యదర్శి విజయారెడ్డి

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ కార్యదర్శి పి.విజయారెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం పొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయారెడ్డి మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అందేలా సీఎం రేవంత్‌రెడ్డి శ్రమిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలిపారన్నారని ఆమె పేర్కొన్నారు.



రాహుల్, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న విజయారెడ్డి

వైకుంఠధామంలో సౌకర్యాలు కల్పించాలి



ఈఈ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉమ్మడి బస్తీల కమిటీ ప్రతినిధులు

బోరబండ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): బోరబండ బలహీనవర్గాల కాలనీలోని వైకుంఠధామంలో కనీస సదుపాయాలు కల్పించాలని పీజేఆర్ ఎస్పీఆర్ హిల్స్ ఉమ్మడి బస్తీల ఐక్యత డెవలప్మెంట్ కమిటీ ప్రతినిధులు కోరారు. దశాబ్దాలక్రితం నిర్మించిన దహనవాటిక శిథిలావస్థకు చేరిందని, వెంటనే కొత్త దహనవాటికలు నిర్మించాలని కోరుతూ జీహెచ్ఎంసీ సర్కిల్-19 ఈఈకి బుధవారం వినతిపత్రం అందజేశారు. రెండురోజుల దహనవాటిక పైకప్పు కూలి మృతదేహంపై పడిందని ఆయన పేర్కొన్నారు. లోకాయుక్త న్యాయస్థానం ఆదేశాల మేరకు వైకుంఠధామం అభివృద్ధికి మంజూరు చేసిన రూ.1.75 కోట్లతో మూడు దహనవాటికలు, ప్రహరీగోడ నిర్మించాలని కమిటీ అధ్యక్షుడు వి.యాదయ్య విజ్ఞప్తి చేశారు.

నా భూమిని కబ్జా చేశారు.. న్యాయం చేయండి

● సినీ నటుడు సయ్యద్ రఫీ

పంజాగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ఓ మంత్రి అండదండలతో తన భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని సినీ నటుడు సయ్యద్ రఫీ ఆరోపించాడు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జస్టిస్ బి.చంద్రకుమార్, తెలంగాణ ఉద్యమకారులు కరుణాకర్ రెడ్డి, పృథ్వీరాజ్ యాదవ్, సొగరా బేగంలతో ఆయన తన గోడు వెళ్లబోసుకున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 265లో ఉన్న 4.04 ఎకరాల భూమిని రేణుక ఎల్లమ్మ గుడికి తమ కుటుంబ సభ్యులు దానం చేశారని, ప్రస్తుతం దాని విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందన్నాడు. దాని పక్కనే సర్వే నంబర్ 264లో తమకు 32.5 గుంటల భూమి ఉందని.. దాన్ని కొందరు కబ్జా చేయడంతో గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే స్టేటస్ కోఆర్డర్ జారీ చేసిందన్నాడు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో న్యాయస్థానం నియమించిన అడ్వకేట్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో తమ భూమి చుట్టూ హద్దు రాళ్లను ఏర్పాటు చేశారని, అయితే రేణుక ఎల్లమ్మ గుడి ఈవో, మరి కొందరు కలిసి వాటిని తొలగించారని చెప్పాడు. హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని.. అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఓ మంత్రి పేరు చెబుతున్నారని ఆరోపించాడు. సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణ ఉద్యమకారుడిని అయిన తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. అధికారాన్ని ఆక్రమాలకు ఉపయోగిస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ అన్నారు.

తాగునీటి పైప్‌లైన్ వేసుకోవద్దని బెదిరించిన వారిపై కేసు

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): తాగునీటి పైప్‌లైన్ వేసుకుంటే చంపేస్తామని బెదిరిస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 ఎన్‌బీటీనగర్‌కు చెందిన వెంకటయ్య తన ఇంటి ముందున్న స్థలం నుంచి పైప్‌లైన్ వేసుకునేందుకు నెల రోజుల క్రితం ప్రయత్నం చేయగా.. అదే వీధిలో ఉండే లింగేశ్, అతడి కుమారులు దుర్గా, ప్రవీణ్ అడ్డుకున్నారు. ఇది తమ బస్తీ అని, ఇష్టం వచ్చినట్టు పైప్‌లైన్ వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ నెల 18న మరోసారి పనులు చేస్తుంటే అడ్డుకోవడంతో పాటు చంపేస్తామని బెదిరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏటీఎంపై మూత్ర విసర్జన చేసిన దుండగుడు

పంజాగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి ఏటీఎం కేంద్రంలో డబ్బులు డ్రా చేసుకున్న అనంతరం ఏటీఎం యంత్రంపై మూత్రవిసర్జన చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్‌భవన్ ప్రధాన రహదారిలో ఉన్న ఆర్బీఎల్ బ్యాంక్ ఏటీఎంలో ఈ నెల 10న రాత్రి ఓ వ్యక్తి నగదు డ్రా చేశాడు. తిరిగి వెళ్లేటప్పుడు ఏటీఎంపై మూత్రవిసర్జన చేశాడు. దీంతో మెషీన్‌లో ఉన్న సెన్సార్స్ పనిచేయలేదు. నగదు డ్రా చేసుకోవడానికి వచ్చే వారు మెషీన్ పనిచేయక ఇబ్బందులు పడ్డారు. విషయం బ్యాంక్ అధికారుల దృష్టికి వెళ్లడంతో వారు మంగళవారం సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించారు. బ్యాంక్ ఆపరేషన్ విభాగం మేనేజర్ రవికుమార్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసి, సీసీ కెమెరా ఫుటేజీని అందజేశారు. రవికుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి సీతక్క ఎమ్మెల్యే స్టిక్కర్ దుర్వినియోగం కేసులో కారు స్వాధీనం

పంజాగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ములుగు ఎమ్మెల్యే, మంత్రి సీతక్కకు సంబంధించిన అసెంబ్లీ కార్ పాస్ స్టిక్కర్ దుర్వినియోగం ఘటనలో పంజాగుట్ట పోలీసులు స్టిక్కర్ వాడుతున్న కారును బుధవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంత్రి సీతక్కకు సంబంధించిన ఎమ్మెల్యే స్టిక్కర్‌ను ఆమెకు, సిబ్బందికి తెలియకుండా వేరే వ్యక్తి తన వాహనానికి అతికించుకుని తిరుగుతున్నాడు. దీనిపై రెండురోజుల క్రితం మంత్రి పీఆర్‌ఓ పాండు నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కారు తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా పోలీసులు వాహన యజమాని వివరాలు తెలుసుకున్నారు. యజమానికి ఫోన్ చేసి అతడు ఇచ్చిన సమాచారం మేరకు కారును స్వాధీనం చేసుకున్నారు. అయితే యజమానిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

ఉద్యోగాల పేరుతో డబ్బు వసూలు.. సంస్థ నిర్వాహకుల అరెస్ట్

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగుల నుంచి డబ్బు తీసుకున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో ఫ్యూజన్ ఫ్యూచర్ హబ్ పేరిట ఓ కంపెనీ ఏర్పాటైంది. నిర్వాహకులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రచారం చేసుకున్నారు. దీంతో నిరుద్యోగి దివ్యతో పాటు అనేక మంది 15 వేల రూపాయల చొప్పున డబ్బు చెల్లించారు. రోజులు గడిచినా ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో బాధితులు సంస్థ ఎదుట ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. కంపెనీ నిర్వాహకులైన డేవిడ్, వైభవ్, హరీష్‌లను అరెస్టు చేశారు. కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు.

గుర్తుతెలియని రైల్వే ప్రయాణికురాలి మృతి

సికింద్రాబాద్‌రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో ఓ మహిళ మృతి చెందింది. సికింద్రాబాద్ రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం 3లో వెయింటింగ్ హాల్‌లో గుర్తు తెలియని 55 మహిళ మృతి చెంది ఉంది. తోటి ప్రయాణికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఆమె ఆచూకీ తెలిస్తే 99087 00054 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో వ్యక్తి..

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణం చేసిన ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నాందేడ్‌కు చెందిన మీర్జా హసీబ్(34) తన తమ్ముడితో కలిసి నాందేడ్ నుంచి ప్యాసింజర్ రైలులో చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. టీబీ వ్యాధితో ఇబ్బంది పడుతున్న హసీబ్ రైల్వే స్టేషన్‌లోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

గ్రానైట్ రాళ్లు మీదపడి కార్మికుడు..

పేట్‌బషీరాబాద్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు గ్రానైట్ రాళ్లు మీదపడటంతో కూలీ మృతి చెందాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన పప్పుయాదవ్(40) కుత్బుల్లాపూర్‌లో నివసిస్తున్నాడు. ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో దండమూడి ఎన్‌క్లేవ్‌లో గ్రానైట్ రాళ్లు దింపడానికి వెళ్లాడు. రాళ్లు దించుతుండగా అవి జారి పప్పుయాదవ్‌పై పడ్డాయి. దీంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

పంజాగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో భూమి, ఇల్లు లేని పేదలు చాలామంది ఉన్నారని, వారికి భూములు, ఇళ్లు ఇవ్వాలని సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ నాయకుడు జి.భిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం యూసుఫ్‌గూడ బస్తీలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుపాకీ చేతపట్టి దున్నే వారికి భూమి కావాలని పోరాడిన వీర వనిత ఆశయాల సాధన కోసం పోరాడాలన్నారు. పేదవారికి భూములు, ఇళ్లు ఇచ్చినప్పుడే మల్లు స్వరాజ్యం ఆశయం నెరవేరుతుందన్నారు. భవన నిర్మాణ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్.అశోక్, ప్రసాద్, జగదీష్, రమేష్, ముత్తయ్య, సత్యనారాయణ సైదయ్య, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులివ్వాలి

బోరబండ, మార్చి 19(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బోరబండ డివిజన్ డైలీలేబర్ బస్తీలో ఆ పార్టీ నాయకులు బుధవారం సర్వే చేశారు. రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు చేయడంలో ఇబ్బందులున్నాయని, కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉండటం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. స్పందించిన సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. రేషన్ కార్డులపై అసెంబ్లీలో ఒకమాట, బయట ఒకమాట చెప్పి పాలకులు జాప్యం చేస్తున్నారని విమర్శించారు. రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఆర్‌ఓ కార్యాలయం ఎదుట గురువారం నిర్వహించనున్న ధర్నాకు దరఖాస్తుదారులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. సీపీఎం నాయకులు టి.సాయి శేషగిరిరావు, గంగులప్ప, ఆనంద్‌రాజ్, బాబూరావు, రాజేష్, రవి రాథోడ్, శ్రీదేవి, శివమ్మ, మున్నా, హేమలత, మంజుల, ఎమ్మార్పీఎస్ బోరబండ నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.



ప్రసన్నకుమార్‌ను సన్మానిస్తున్న చార్టెడ్ అకౌంటెంట్లు

ఐసీఏఐ ఉపాధ్యక్షుడిగా ప్రసన్నకుమార్

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా సీఏ ప్రసన్నకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన్ను సంస్థ ప్రతినిధులు సన్మానించారు. ఆయన నాలుగేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. ప్రసన్నకుమార్ తన వృత్తి నైపుణ్యాల ద్వారా ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. డిజిటల్ యుగంలో వస్తున్న మార్పుల ఆధారంగా చార్టెడ్ అకౌంటెంట్లు నైపుణ్యాలను పెంచుకోవాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏఐ, అవాపా జాతీయ అధ్యక్షులు, సీఏ బెల్లి శ్రీధర్, ఆఫీస్ బేరర్స్, ఈసీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

సర్వమత సమైక్యతే రంజాన్ ప్రత్యేకత

బోరబండ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సర్వమత సమైక్యతే రంజాన్ ప్రత్యేకత అని వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం జాతీయ కార్యదర్శి డా. పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌లో సలీం పాషా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు రవిశేఖర్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరై ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి మాజీ అధ్యక్షుడు బ్రదర్ ఎం.పీటర్ పాల్, మోజెస్, నాగరాజు, భరత్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

విశ్వక్‌సేన్ ఇంట్లో చోరీ.. ముగ్గురి అరెస్ట్

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): సినీ నటుడు విశ్వక్‌సేన్ ఇంట్లో చోరీ చేసిన ముగ్గురిని ఫిలింనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఫిలింనగర్ రోడ్డు నంబర్ 8లో విశ్వక్‌సేన్ తండ్రి రాజు, సోదరి నివాసముంటున్నారు. ఈ నెల 15న దుండగులు వెనుక ద్వారం నుంచి ఇంట్లోకి ప్రవేశించి రూ.2 లక్షల విలువ చేసే రెండు డైమండ్ రింగ్స్, హెడ్ ఫోన్ చోరీ చేశారు. రాజు ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించారు. భీమవరపు స్వరాజ్, బొల్లి కార్తిక్, నేరెడుమల్లి సందీప్‌లను అదుపులోకి తీసుకుని చోరీ చేసిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

పార్క్ చేసి ఉన్న రెండు ఆటోలు దగ్ధం

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): పార్క్ చేసి ఉన్న రెండు ఆటోలకు నిప్పంటుకున్న ఘటన బంజారాహిల్స్‌లో చోటుచేసుకుంది. రోడ్డు నంబర్ 11కు చెందిన మహ్మద్ హమీదుద్దీన్ సిద్ధిఖీ అనారోగ్యంతో బాధపడుతున్న తన సోదరి, భావను ప్రతి రోజు ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు రెండు ఆటోలను అద్దెకు తీసుకున్నాడు. ఈ నెల 18న ఆస్పత్రి నుంచి వచ్చాక ఆటోలను ఇంటి సమీపంలో ఉన్న ఖాళీ స్థలం పెట్టాడు. కొద్ది సేపటి తర్వాత అలికిడి వినిపించడంతో బయటకు వచ్చి చూడగా ఆటోలకు మంటలు అంటుకున్నట్టు గమనించాడు. వెంటనే స్థానికులతో కలిసి మంటలను అదుపు చేశాడు. అప్పటికే రెండు ఆటోలు కాలిపోయాయి. హమీదుద్దీన్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అతివేగంతో డివైడర్‌ను ఢీకొట్టిన కారు

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌కు ఢీకొట్టింది. బుధవారం తెల్లవారుజామున మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ వైపు వెళ్తున్న కారు రోడ్డు నంబర్ 10లోకి రాగానే అదుపుతప్పింది. అతివేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీకొట్టింది. కారులో ఉన్న బెలూన్‌లు తెరుచుకోవడంతో డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అతడు కారును అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. కారు నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోర్ బ్రాంచ్‌లపైనే మౌలిక సదుపాయాల భవిష్యత్

- నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ చైర్మన్ సహస్రబుదే



వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎన్‌బీఏ చైర్మన్ సహస్రబుదే, జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలోని మౌలిక సదుపాయాల భవిష్యత్తు కోర్ బ్రాంచిలైన సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల పైనే ఆధారపడి ఉందని నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) చైర్మన్ అనిల్ సహస్రబుదే అన్నారు. బుధవారం జేఎన్‌టీయూ వాటర్ రిసోర్సెస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌బీఏ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వంతెనలు, రహదారులు, డ్యామ్స్ నిర్మించే సివిల్ ఇంజనీర్లు లేకపోతే వ్యవసాయం, నీటి వనరులకు ఇబ్బందులు తప్పవన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సును తొలగిస్తే టాటామోటార్స్, మారుతీ వంటి ఆటోమొబైల్ కంపెనీలకు ఇంజనీర్లను ఎక్కడి నుంచి తీసుకురావాలని ప్రశ్నించారు. సివిల్, మెకానికల్ కోర్సులపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్స్‌కు, జేఎన్‌టీయూ అధికారులకు సూచించారు. కోర్ బ్రాంచ్‌ల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు ఏఐ, డేటాసైన్స్ వంటి మైనర్ డిగ్రీలు పూర్తిచేస్తే.. కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు ఏఐసీటీఈ అనుమతిస్తుందన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు గుర్తింపు

విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులకు పూర్తిసమయం అందుబాట్లో ఉంటున్న కాంట్రాక్టు/అడ్‌హాక్ టీచింగ్ అసిస్టెంట్స్‌ను ఎన్‌బీఏ సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్టులో ఫ్యాకల్టీగానే పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ప్రకారం విద్యాసంస్థల నాణ్యతను మూల్యాంకనం చేయాల్సి ఉందన్నారు.

కన్సల్టెన్సీలను అప్రోచ్ కావొద్దు

ఎన్‌బీఏ అక్రిడిటేషన్ పోర్టల్‌లో డేటా ఫిల్లింగ్ కోసమని కాలేజీలు కన్సల్టెన్సీలను అప్రోచ్ కావాల్సిన అవసరం లేదని సహస్రబుదే స్పష్టం చేశారు. ఎన్‌బీఏ ఫార్మాట్లో అడిగిన డేటాను సమర్పిస్తే చాలన్నారు. భారత ప్రభుత్వం తీసుకువస్తున్న నేషనల్ డిజిటల్ ఆర్కిటెక్చర్ తరహా వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీఏ సభ్య కార్యదర్శి అనిల్‌కుమార్ నాసా, ఒడిశా ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఎస్ఎస్ పట్నాయక్, ఎంఎస్ రామయ్య యూనివర్సిటీ డీన్ రంగనాథ్, జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు కామాక్షి ప్రసాద్, గిరిధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు దక్షిణ డిస్కం అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. రంగారెడ్డి జోన్‌లో పాతబకాయిల వసూళ్లు, అండర్ డిస్ కనెక్షన్లు, కమర్షియల్ బిల్లుల వసూళ్లకు రంగారెడ్డి జోన్ డీఈటీ కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నోడల్ టీమ్‌ను నియమించారు. నోడల్ టీంలో అసిస్టెంట్ అకౌంట్‌ఆఫీసర్, స్థానిక ఏడీఈ సభ్యులుగా ఉంటారు. బుధవారం బకాయిల వసూళ్లకు కాటేదాన్ తదితర ప్రాంతాల్లో స్థానిక ఆపరేషన్ వింగ్ ఇంజనీర్లతో కలిసి కమర్షియల్, కేటగిరి 3 సర్వీసులు పరిశీలించడంతో పాటు పాత బకాయిలు చెల్లించాలని వినియోగదారులకు సూచించారు. పలువురి నుంచి బకాయిలు వసూలు చేశారు. విద్యుత్ చౌర్యం, మీటర్ ట్యాంపరింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర పోషిస్తుందని సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ అన్నారు. బుధవారం రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నితన్ ఆధ్వర్యంలో 'కాస్ట్యూమ్స్ డిజైన్ ఇన్ సినిమా వర్క్‌షాప్'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మూడు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాపును ఔత్సాహిక సినీ ప్రేమికులు వినియోగించుకోవాలన్నారు. సినిమా రంగంలో అనేక విభాగాల్లో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ ఒకటని అయితే సినిమా నిర్మాణంలో ఇది అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనకుండా అన్ని సినిమాల్లో కథకు తగినట్లు కాస్ట్యూమ్స్ ఉంటేనే సినిమా విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీపాద్ మాచర్ల, అక్షరకుమార్ తదితరులు పాల్గొని నిర్వాహకుడు నితిన్‌రెడ్డిని సత్కరించి అభినందించారు.

హెచ్‌సిటీ పనులకు భూసేకరణ పూర్తి చేయండి



అధికారులతో కలిసి భూసేకరణ పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హెచ్-సిటీ పనులు ప్రారంభించేందుకు కావాల్సిన భూ సేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను అదేశించారు. సికింద్రాబాద్ జోన్‌లో పలు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. పాటిగడ్డ ఆర్‌ఓబీ, రసూల్ పుర ఫ్లైఓవర్, ఏఓసి చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం, ఆర్‌కేపురం, చిలకలగూడ ఆర్‌యూబీ పనులకు స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ అధికారులు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్ పాల్గొన్నారు.

నేడు, రేపు ఎంసీహెచ్‌ఆర్డీలో ప్రిజన్ కాన్ఫరెన్స్



జాతీయ ప్రిజన్ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ ఎ.నరసింహ తదితరులు

పంజాగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ప్రిజన్ సంస్థ ఆధ్వర్యంలో జైళ్లను పరివర్తన కేంద్రాలుగా ఏ విధంగా తీర్చిదిద్దాలి అనే అంశంపై దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రోజుల పాటు నేషనల్ ప్రిజన్ కాన్ఫరెన్స్-2025 జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవనరుల అభివృద్ధి సంస్థలో ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సీనియర్ ఐపీఎస్ అధికారులు, విద్యావంతులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు తదితరులు పాల్గొంటారని రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ, ప్రిజన్ వరల్డ్ సంస్థ ఉపాధ్యక్షుడు ఎనరసింహ తెలిపారు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను సంస్థ సభ్యులు ఎ.అశోక్‌కుమార్, బినీత్ సింగ్, ఎల్.ఎం.చౌదరి,వినోద లక్ష్మితో కలిసి ఆవిష్కరించారు. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభిస్తారని, రెండో రోజు ముగింపు సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. డీజీపీ జితేందర్, సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ డీజీ వీకే సింగ్ తదితరులు హాజరవుతారని ఆయన చెప్పారు.

ఆర్య సమాజ్ భవన నిర్మాణం ఎప్పుడు?

- కంటోన్మెంట్ బోర్డు అనుమతి కోసం ఎదురుచూపులు
- ప్రస్తుతం ఖాళీ స్థలంతో దర్శనం
- దక్షిణ భారత దేశంలో మొట్టమొదటిగా స్థాపన

ఎందరో మహానుభావులు విద్యాబుద్ధులు నేర్చుకున్న బొల్లారం సాధన మందిర్ వద్ద ఉన్న ఆర్య పాఠశాల (ఆర్య సమాజ మందిరం) ప్రస్తుతం ఖాళీ స్థలంతో దర్శనమిస్తోంది. ఆర్య సమాజ మందిరం 1909లో సుమారు 106 సంవత్సరాల పూర్వం దక్షిన భారత దేశంలోని మొట్టమొదటిగా స్థాపించబడింది. ఆ రోజుల్లో ఎక్కడా లేని ప్రాంతంలో 1925 సంవత్సరంలోనే బొల్లారం ఆర్య సమాజ్‌లో గ్రంథాలయం ఉండేది. దీంతో పాటు పాఠశాలను నడిపేవారు. విద్యార్థులకు యోగా, సంస్కృతం కూడా నేర్పించేవారు. ఈ పాఠశాలలో చదువుకొని తర్వాత బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రీ పట్టా పొందిన సోమదేవ శాస్త్రీ బొల్లారంలో కొంత కాలం గురుకులం కూడా నడిపి వేద విద్యావ్యాప్తికి ఆర్య సమాజ ప్రచారానికి విశేష కృషి చేశారు.



నాడు ఆర్య సమాజ్ భవనం



నేడు ఆర్య సమాజ్ భవనం కూల్చి వేసిన స్థలం

తిరుమలగిరి, మార్చి 19(ఆంధ్రజ్యోతి): బొల్లారం ఆర్య సమాజ్ పాఠశాలలో చదువుకున్న వారిలో పద్మశ్రీ డాక్టర్ టీవీ నారాయణ, టీవీ దేవదత్త, ఎంఎన్ లింగం లాంటి ప్రముఖులు ఎందరో ఉన్నారు. విరాట్ పత్రికను స్థాపించి కృణ్వంతో విశ్వమార్యం అని ఆర్య సమాజ సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన వెంకటేశ్వర శాస్త్రి కూడా స్ఫూర్తి పొందారు. స్వాతంత్రంలో బొల్లారం ఆర్య సమాజ్‌లో శిక్షణ పొందిన కార్యకర్తలు ప్రముఖ పాత్ర పోశించారు.

అప్పట్లోనే ఉత్తర భారత దేశం నుంచి ప్రముఖ విద్వాంసులు పండితులు బొల్లారం ఆర్య సమాజ్‌ను సందర్శించి పలు కార్యక్రమాల్లో పాల్గొనే వారు వారి వారి ప్రవచనాలతో ఎందరినో ఉత్తేజ పరిచారు. మరెందరికో ప్రేరణ కల్పించారు. వారి వారి ఉత్తేజం, ప్రేరణ వలన ఈ ప్రాంతంలోని చాలా మంది ధార్మిక జీవన విధానానికి మారారు. ఇతరులు కూడా మార్గదర్శకులు అయి సమాజ సేవ చేయడంలో దేశ భక్తిలో ముందున్నారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఆర్య సమాజ్ మందిరం శిథిలావస్థకు చేరుకోవడంతో నిర్వాహకులు కొన్ని ఏళ్ల క్రితం కూడ్చి వేశారు. పునర్నిర్మాణం చేయాలంటే కంటోన్మెంట్ అధికారుల ద్వారా కొంత అడ్డంకులు సృష్టిస్తున్నారు. బ్రిటీషుల కాలం కంటే ముందు నుంచి ఆర్య సమాజ భవనం ఉన్న నేపథ్యంలో ఇక్కడి నుంచి కార్యకలాపాలు చేపట్టడం తప్పితే దానికి సంబంధించిన ఆర్య సమాజ మందిరం డాక్యుమెంట్స్ నిర్వాహకుల వద్ద లేవు. ఆర్య సమాజ మందిరం పునర్ నిర్మాణానికి అనుమతి కావాలని కంటోన్మెంటు అధికారులకు నిర్వాహకులు దరఖాస్తు చేసుకున్నారు. నిర్మాణం చేపట్టకుండా అధికారులు ఏదో ఒక కొరివి పెడుతున్నారని నిర్వాహకులు వాపోవుతున్నారు. ఆర్య సమాజ మందిరం ద్వారా నేటి యువతకు మంచి అలవాట్లను నేర్పించే విధంగా కృషి చేయడానికి ముందుకొస్తున్నా అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని చందంగా అధికారులు తమకు అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆర్య సమాజ్ నిర్వాహకులతో పాటు స్థానికులు ఒకింత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆర్య సమాజ్ మందిరం నిర్మాణానికి కంటోన్మెంట్ అధికారులు ప్రోత్సహించాలని స్థానికంగా డిమాండ్ పెరుగుతోంది.

కంటోన్మెంట్ బోర్డుకు ట్యాక్స్ కూడా చెల్లించాం



కంటోన్మెంటు బోర్డు నిబంధనల మేరకు ట్యాక్స్‌తో సహా పేమెంట్ చేశాం. భవన పునర్నిర్మాణం అనుమతికి దరఖాస్తు చేసుకున్నాం. ఆర్య సమాజం కంటోన్మెంటు రికార్డుల్లో ఆర్య పాఠశాల ఉందని, అందుకు కావాల్సిన డాక్యుమెంట్లు సబ్మిషన్ చేయాలని అధికారులు సూచించారు. డాక్యుమెంట్లు కూడా సబ్మిషన్ చేశాం. వెంటనే భవన పునర్నిర్మాణానికి అనుమతిస్తే నిర్మాణం చేపడతాం. సుమారు 600 చదరపు గజాలలో ఆర్య సమాజ్ మందిరం ఉంది. ఆ స్థలంలోనే నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

- పీడీ అశోక్ కుమార్

ఎల్‌ఓసీ అందజేత

మారేడుపల్లి, మార్చి 19(ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్‌కు చెందిన శరణ్ కుమార్ చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగ, రూ. 2 లక్షలు మంజూరయ్యాయి. ఈమేరకు మంజూరైన ఎల్‌ఓసీ పత్రాన్ని బుధవారం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీపతి, జనార్ధన్, అభిషేక్, రాజు, శ్రీనివాస్ రావు, ఉదయ్ పాల్గొన్నారు.

'మేరాబూత్ మజ్‌బూత్'

చిలకలగూడ, మార్చి 19(ఆంధ్రజ్యోతి: మెట్టుగూడ డివిజన్ విజయపురి కాలనీలో బుధవారం మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి, దిశా కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యకర్తలు మేరా బూత్ మజ్ బూత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శారదా మల్లేష్ మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం చెపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకి అందేలా చూడాలన్నారు.



జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోన్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆశాలత బుధవారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డిని తార్నాకలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

- తార్నాక, మార్చి 19(ఆంధ్రజ్యోతి)

మానవ సేవే మాధవ సేవ



హిందూ శ్మశానవాటికలో షెడ్, లెబర్ క్వార్టర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, మార్చి 19(ఆంధ్రజ్యోతి): మానవ సేవే మాధవ సేవ అని సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. బుధవారం మారేడుపల్లి హిందూ శ్మశానవాటికలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన షెడ్డును, కమిటీ మెంబర్స్, దాతల సహాయంతో శ్మశాన వాటిక వర్కర్స్ కోసం నిర్మించిన లేబర్ క్వార్టర్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రేవ్ యార్డ్ కమిటీ మెంబర్స్ తరఫున వర్కర్స్‌కు ఎమ్మెల్యే నూతన బట్టలు పంపిణీ చేసి, గ్రేవ్‌యార్డ్‌ను అభివృద్ధి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ఇతర గ్రేవ్ యార్డ్‌లను కూడా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో గ్రేవ్‌యార్డ్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్, ఉమాశంకర్, జగ్గం మహేష్, నాగేష్, బాబు రావు, శివ, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు, సీఐటీయూ నాయకులు

అడ్డగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బడ్జెట్‌లో ఆశా వర్కర్లకు రూ. 18 వేలు ఫిక్సిడ్ వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జోన్ కన్వీనర్ ఎం.అజయ్‌బాబు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు బుధవారం మారేడుపల్లి తహసీల్దార్ బీమయ్యగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అజయ్‌బాబు మాట్లాడుతూ.. తెలంగాణలో ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18వేలు ఇవ్వాలని 2023 నుంచి ధర్నాలు, ఆందోళన చేస్తున్నామన్నారు. 2023 అక్టోబరు 9న కోఠిలోని కమిషనర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఆశా వర్కర్లతో ధర్నా చేశామన్నారు. ఆశా వర్కర్లతో హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చర్చలు కూడా జరిగాయన్నారు. బడ్జెట్‌లో ఆశా వర్కర్లకు రూ. 18వేలు ఫిక్స్‌డ్ వేతనం అందించాలని, ఏఎన్ఎం శిక్షణ అనంతరం అశాలకు ఏఎన్ఎం పోస్టులో ప్రమోషన్ కల్పించాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు రూ. 50 లక్షల బీమా ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు పండుగలు, ఆదివారాల్లో సెలవులు ఇవ్వాలని, మెడికల్ సెలవులు ఆరు నెలల పీఆర్‌సీ ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. గతంలో నిర్వహించిన లెప్రసీ పెండింగ్ డబ్బులు, పల్స్ పోలియో డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరుకావాలి



పదో తరగతి విద్యార్థులు

పద్మారావునగర్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలకు హాజరు కావాలనీ హెచ్ఎం కోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పరీక్షల సందర్భంగా బోయగూడలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాగా చదువుకొని పరీక్షలకు హాజరుకావాలని, చదివిన కొద్దిసేపైనా శ్రద్ధగా చదవాలన్నారు. పదో తరగతికి చెందిన 53 మంది విద్యార్థులకు హాల్‌టికెట్లు, ఎగ్జామ్ ప్యాడ్, జామెంటరీ బాక్స్, పెన్నులను అందజేశారు. మళ్లీ ఎప్పుడు కలుస్తామో అని విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ ఫొటోలు, సెల్ఫీలు దిగారు.

'పేద విద్యార్థులకు తోడ్పాటు అందించాలి'

తిరుమలగిరి, మార్చి 19(ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులు ఆర్థిక కారణాలతో విద్యకు దూరం కాకుండా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ సహాయం చేసేందుకు ముందుకు రావాలని బిజుమల్ల మాధవ సూర్యనారాయణ శర్మ సిద్ధాంతి స్మారక సేవా భారతీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బిజుమల్ల బిందు మాధవ శర్మ సూచించారు. బుధవారం తిరుమలగిరిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన మాలక్ నిహారిక, ఆసిఫా, మహబూబ్, గౌరై రేణుకకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. స్కూల్‌లో ఉత్తమ ప్రదర్శన చేసిన అన్ని తరగతుల విద్యార్థులకు మెమోంటోలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో మంది పేద విద్యార్థులు ఆర్థిక భారంతో చదువును మధ్యలోనే వదిలేస్తున్నారని, దీనివల్ల దేశానికి ఉపయోగపడే బావి భారత పౌరులు దూరమవుతున్నారని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు వాటిపై కూడా ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులతో పాటు గురువులను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, ట్రస్టు కోశాధికారి సుబ్రహ్మణ్యం, ట్రస్టీ భాగ్య నారాయణ, ప్రతినిధులు పెసరి శ్రీనివాస్, సరళ, గీతా, సురేష్, భువన తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి'

మారేడుపల్లి, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో 35 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు ఎం.కిషోర్ కుమార్, తల్ల ప్రగడ మహేష్, కె.దుర్గయ్య డిమాండ్ చేశారు. బకాయిలను చెల్లించాలని బుధవారం సికింద్రాబాద్ జేబీఎస్ ఈడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2017 పే స్కేల్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల యూ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. విశ్రాంత ఉద్యోగులను సూపర్ లగ్జరీ, డీలక్స్‌లలో ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు కేఎంఎస్ రెడ్డి, కేవీ రామ్‌నర్సయ్య, పత్తి చంద్రమౌళి, రమణయ్య, ఇప్పల రాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈడీ, సికింద్రాబాద్ ఆర్.ఎం. పేషీలో వినతి పత్రం అందజేశారు.

'పోలీసులకు సమాచారం ఇవ్వాలి'

అడ్డగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో జరిగే మతసామరస్యం, ఇతర గొడవలు జరుగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇచ్చే బాధ్యత పీస్ కమిటీ సభ్యులకు ఉందని గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య సూచించారు. బుధవారం గోపాలపురం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన గోపాలపురం, తుకారాంగేట్, మారేడుపల్లి పోలీస్ స్టేషన్‌లకు చెందిన పీస్ కమిటీ సభ్యుల ప్రత్యేక సమావేశానికి ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినం ఇతర పండుగల సందర్భంగా ప్రాంతాల్లో జరిగే అసాంఘికంగా జరిగే కార్యక్రమాలను పోలీసులకు సమాచారం ఇచ్చే బాధ్యత పీస్ కమిటీ సభ్యులకు ఉందన్నారు. కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులతో పాటు తుకారాంగేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్, గోపాలపురం ఇన్‌స్పెక్టర్ నరేష్, మారేడుపల్లి ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌తో పాటు ఎస్సైలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని ప్రయాణికురాలి మృతి

సికింద్రాబాద్‌రైల్వే స్టేషన్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో ఓ వృద్ధురాలు మృతి చెందింది. సికింద్రాబాద్ రైల్వే సిట్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నంబరు 3లో వెయింటింగ్ హాల్‌లో గుర్తు తెలియని 55 ఏళ్ల వృద్ధురాలు మృతి చెంది ఉంది. తోటి ప్రయాణికుల గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకొని మృతురాలు అనారోగ్యంతో మృతి చెందిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. వృద్ధురాలి ఆచూకీ తెలిస్తే వెంటనే 99087 00054 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుడు..

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణం చేసిన ఓ ప్రయాణికుడు అనారోగ్యంతో మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నాందేడ్‌కు చెందిన మీర్జా హసీబ్(34)తన తమ్ముడితో నాందేడ్ నుంచి ప్యాసింజర్ రైలులో చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. రైల్వే స్టేషన్‌లో టీబీ వ్యాధితో ఇబ్బందిపడుతున్న హసీబ్ రైల్వే స్టేషన్‌లోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని కొందరు, కీలకమైన విద్యా తదితర రంగాలకు ప్రాధాన్యం ఇవ్వలేదని మరి కొందరు పేర్కొన్నారు. అంకెల గారడీ తప్ప ఇందులో గొప్పతనమేమీ లేదని అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పలువురు వారి భిన్నాభిప్రాయాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

- సికింద్రాబాద్/అడ్డగుట్ట/రాంగోపాల్‌పేట్, మార్చి 19(ఆంధ్రజ్యోతి)

అంకెల గారడీ తప్ప.. చిత్తశుద్ధేది?



బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప.. రాష్ట్రాభివృద్ధి కోసం చిత్తశుద్ధి ఏ కోశాన కనిపించలేదు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిలో, అమలు చేసిన సంక్షేమ పథకాల్లో కనీసం కొంచెమైనా చేయాలన్న తపన కూడా లేదు. గతేడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రకటించిన అంశాలు, చేసిన కేటాయింపులు, ఖర్చు పెట్టిన మొత్తం... తదితర లెక్కలే లేవు. ఈ సంవత్సరం బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరుత్సాహపరచేలా ఉంది.

- తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే, సనత్‌నగర్

అన్ని వర్గాలను నిరాశ పరిచేలా..



సంక్షేమం, అభివృద్ధికి పూర్తిగా తిలోదకాలు పలకడంతోపాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దాలను విస్మరించింది. పించన్ల పెంపు, కల్యాణలక్ష్మికి అదనంగా తులం బంగారం, రూ.2,500 చొప్పున మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి, తదితర హామీలకు నిధులు కేటాయించలేదు. జంటనగరాల ప్రజలకు వేసవికి ముందే దాహార్తిని ఎదుర్కొంటున్నారు. మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులను సైతం ప్రభుత్వం విస్మరించింది.

- తీగుల్ల పద్మారావుగౌడ్, మాజీ స్పీకర్, ఎమ్మెల్యే, సికింద్రాబాద్

సామాజిక న్యాయం



రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించింది. అన్ని కులాలు, వర్గాలకు సంక్షేమాన్ని, యావత్ తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దోహదపడేలా ఉంది. విద్య, వైద్యం, క్రీడా, మహిళ, శిశు సంక్షేమం తదితర రంగాలకు పెద్ద పీట వేసింది. నగరాన్ని వరద ముంపు నుంచి కాపాడడానికి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక నిధులు కేటాయించడం హర్షణీయం. ప్రతి నియోజకవర్గానికి అంబేడ్కర్ ఐడియాలజీ సెంటర్ కేటాయించడం శుభపరిణామం.

- ఎన్.శ్రీగణేష్, ఎమ్మెల్యే, కంటోన్మెంట్

అన్ని రంగాలకు ప్రాధాన్యం



వ్యవసాయ, ఇతర రంగాలకు పెద్ద పీట వేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతోంది. వ్యవసాయ శాఖకు రూ. 24,439 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి రూ. 2,862 కోట్లు కేటాయించడం హర్షణీయం

- దివ్య, గృహిణి, తిరుమలగిరి

అంకెలు కాదు.. లెక్కలు తేల్చండి



రాష్ట్ర బడ్జెట్‌లో అంకెల గారడి కాదు... ఆచరణలో వాటి లెక్కలు తెల్చాలి. గత సంతవత్సం జీహెచ్ఎంసీకీ రూ.24 వందల కోట్లను ప్రకటించి 12 వందల కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. ప్రతి విషయంలో బీసీ సంక్షేమ శాఖలో కానీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలో కానీ దేనిలోనైనా రూ. 3 లక్షల 15 వేల కోట్ల బడ్జెట్ అని చెప్పుకోవడకాదు.. ఆ బడ్జెట్‌లో ఎంతఖర్చు చేస్తున్నారో చెప్పాలి. రూ. 2 లక్షల 20 వేల కోట్ల వాస్తవ బడ్జెట్ అయితే రూ. 3 లక్షల 15 వేల కోట్ల అతి పెద్ద బడ్జెట్‌ను ప్రవేశ పెట్టామని గొప్పగా చెప్పుకోవడం కాదు. జీహెచ్ఎంసీ పరిస్థితి మరీ గోరంగా ఉంది. పని చేసిన కాంట్రాక్టర్లకు 15 నుంచి 20 నెలలకు బిల్లులు చెల్లించలేని స్థితిలో జీహెచ్ఎంసీ ఉంది.

- చీర శ్రీకాంత్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు

సమతుల్యత పాటించారు



తెలంగాణ బడ్జెట్ అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని సమతుల్యత పాటించారు అనడంలో సందేహం లేదు. విద్యా, వైద్య రంగాలకు మరి కొంత ప్రాధాన్యం ఇచ్చింటే బాగుండేది. తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి ఈ బడ్జెట్ సహకరిస్తోంది.

- ఎంవీవీ సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయుడు

విద్యకు ప్రాధాన్యం లేదు



విద్యకు ఇచ్చిన హామీ అమలు పరుచడంలో కాంగ్రెస్ ప్రభుత్వ పూర్తిగా విఫలమైంది. విద్యకు మరో సారీ మొండి చెయి చూపించింది. గత ప్రభుత్వానికి భిన్నంగా విద్యకు 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి, ఈ బడ్జెట్ కేవలం 7.75శాతం మాత్రమే కేటాయించడం బాధాకరం.

- సీహెచ్ లక్ష్మీనారాయణ, బాలల పరిరక్షణ వేధిక జిల్లా కార్యదర్శి

విద్యకు ఎక్కువ శాతం ఇవ్వలేదు



బడ్జెట్‌లో విద్యకు అవసరమైన 15 శాతం కేటాయించలేకపోయింది. విద్యకు 15 శాతం కేటాయించాలని గత ఏడాది నుంచి కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు, సామాజిక నాయకులు ఎమ్మెల్సీలను కలిసి వినతి పత్రం సమర్పించినా విద్యకు బడ్జెట్‌లో మోసమే జరిగింది.

- వెంకట్‌రెడ్డి, సామాజిక కార్యకర్త